E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు

SEP 7

## తెలుసుకుందాం !

**సెప్టెంబర్ 07: చరిత్రలో ఈరోజు**

**1822:ఈ రోజున బ్రెజిల్ పోర్చుగల్ నుండి స్వాతంత్ర్యం పొందింది, దీనిని బ్రెజిలియన్ స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటారు.**

**1940:రెండవ ప్రపంచ యుద్ధంలో, 300 జర్మన్ బాంబర్లు లండన్‌పై దాడి చేశాయి, ఇది వరుసగా 57 రాత్రుల బాంబు దాడిలో మొదటిది, దీనినే "బ్లిట్జ్" అంటారు.**

**1990:సిక్కుమత చరిత్రలో, గురునానక్ అతని శిష్యుడు అయిన బండూను గురువుగా నియమించారు.**

ఆదివారం తెలుగు గళం సెప్టెంబర్ 07 తెలంగాణ - ఆంధ్రప్రదేశ్

## ట్రంప్‌ని అభినందించిన మోడీ



న్యూఢిల్లీ : భారత్ అమెరికా సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందించారు. శుక్రవారం ట్రంప్ అమెరికా-భారత్‌ల మధ్య ప్రత్యేక సంబంధం ఉందని, తాను ప్రధాని మోడీతో ఎప్పుడూ స్నేహంగా ఉంటానని అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ శనివారం సానుకూలంగా స్పందించారు. ఇరు దేశాల సంబంధాలపై సానుకూల స్పందనకు మోడీ ట్రంప్‌ని అభినందించారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే సమగ్రంగా ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంతో భారత్, అమెరికా సానుకూల సంబంధాలనే కలిగి వున్నాయి అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

కాగా, శుక్రవారం ట్రంప్ తన కార్యాలయంలో భారత్ %-% అమెరికా సంబంధాలపై మాట్లాడుతూ.. 'నేను మోడీతో ఎప్పుడూ స్నేహంగా ఉంటాను. ఆయన గొప్ప ప్రధానమంత్రి. నేను ఆయన ఎప్పుడూ స్నేహితులమే. కానీ ఇటీవలి కాలంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. కానీ భారత్- అమెరికాల మధ్య ప్రత్యేక సంబంధం ఉంది. దాని గురించి చింతించాల్సిన పనిలేదు. మనకు అప్పుడప్పుడు ఇలాంటి క్షణాలు ఉంటాయి అని అన్నారు. ప్రధాని మోడీ ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహక సంస్థ సదస్సుకి వెళ్లడం.. పుతిన్, జిన్‌పింగ్‌తో సన్నిహితంగా ఉన్నట్లు కనిపించింది. దీంతో మోడీ పుతిన్, జిన్‌పింగ్‌తో క్లోజ్‌గా

# టెక్ దిగ్గజాలకు ట్రంప్ 'విందు' బెదిరింపులు



- అమెరికాలో మీ పెట్టుబడులు ఎంత? అంటూ నిలదీత
- శ్వేతసౌధంలో అధ్యక్షుడి విందుకు దిగ్గజాల హాజరు
- టెస్లా అధినేత ఎలన్ మస్క్‌కు అందని ఆహ్వానం

వాషింగ్టన్: అమెరికాలో పెట్టుబడులే లక్ష్యంగా పలువురు టెక్ దిగ్గజాలకు ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విందు ఇచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌజ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ టెక్నాలజీ సంస్థల అధిపతులు, సిఇఓలు హాజరయ్యారు. అమెరికా ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ ఆధ్వర్యంలో జరిగిన ఏఐ ఈవెంట్ అనంతరం ఈ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిమ్‌కుక్, సుందర్ పిచారు, మార్క్ జుకర్‌బర్గ్, సత్యనాదెళ్ల వంటి పలువురు టెక్ దిగ్గజాలు హాజరయ్యారు. అయితే ట్రంప్ ఒకప్పటి మిత్రుడు, టెస్లా అధినేతకు మాత్రం ఆహ్వానం అందకపోవటం గమనార్హం. తనకు ఆహ్వానం అందిందనీ, తాను మాత్రం ఈ విందుకు హాజరు కాలేకపోయానని మస్క్ వివరణ ఇచ్చారు. విందుకు పిలిచినట్టే పిలిచి అస్సలు అమెరికాలో మీరు పెట్టిన పెట్టుబడులు ఎంత అంటూ టెక్ దిగ్గజాలను ట్రంప్ నిలదీశారు. ఇతర దేశాల్లో పెట్టిన పెట్టుబడులు ఇక చాలించాలని, స్వదేశానికి తిరిగి రావాలని ఆయన తనదైన శైలిలో బెదిరించినట్లు సమాచారం.

'టిమ్.. అమెరికాలో యాపిల్ ఎంత పెట్టుబడులు పెట్టనుంది. అది చాలా పెద్ద మొత్తమే అయి ఉంటుందని నాకు తెలుసు. ఇన్నాళ్లూ మీరు బయట (ఇతర దేశాల్లో) పెట్టుబడులు పెట్టింది చాలు. ఇక స్వదేశానికి తిరిగిరండి. ఎంత పెట్టుబడి పెడతారు?" అని యాపిల్ సిఇఒ టిమ్ కుక్‌ను ట్రంప్ అడిగారు. దీనికి టిమ్ బదులిస్తూ.. '600 బిలియన్ డాలర్లు' అని చెప్పారు. భారత్‌లో యాపిల్ కార్యకలాపాలు నిలిపివేయాలంటూ గత కొంత కాలంగా ఆ సంస్థపై ట్రంప్ ఒత్తిడి చేస్తోన్న విషయం తెలిసిందే. అయితే భారత్‌ను టార్గెట్‌గా చేసుకొనే విదేశాల్లో పెట్టుబడులు ఆపేయాలని ట్రంప్.. టిమ్‌ను ప్రశ్నించినట్టు విశ్లేషకులు చెప్తున్నారు.

ఇక ట్రంప్ అడిగిన ఇదే ప్రశ్నకు మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్ బదులిస్తూ.. '600 బిలియన్ డాలర్లు' ఇన్వెస్ట్ చేయనున్నట్టు చెప్పారు. రాబోయే రెండేండ్లలో 250 బిలియన్ డాలర్లు అమెరికాలో పెట్టుబడులు పెట్టబోతున్నామని గూగుల్ సిఇఒ సుందర్ పిచారు తెలిపారు. ఏటా 80 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడతామని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల బదులిచ్చారు. టెక్ దిగ్గజాల సమాధానాలకు ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడులు చాలా పెద్ద మొత్తమనీ, వీటితో పెద్ద ఎత్తున ఉద్యోగలు సృష్టించొచ్చని వారిని అమెరికా అధ్యక్షుడు అభినందించారు.

### మస్క్‌కు మళ్లీ షాకిచ్చిన ట్రంప్

ఈ విందుకు టెస్లా అధినేత, ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్‌కు ఆహ్వానం అందకపోవడం చర్చనీయాంశమైంది. అధ్యక్ష ఎన్నికలకు ముందు, ఆ తర్వాత కొంతకాలం పాటు ట్రంప్ వెంటే నడిచిన మస్క్.. ఆ తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో బహిరంగంగానే పరస్పర విమర్శలు చేసుకున్న విషయం విదితమే. ఇద్దరి మధ్య సంబంధాలు చెడిన కారణంగానే తాజాగా టెస్లా అధినేతను అధ్యక్షుడు ఆహ్వానించలేదనే చర్చలు నడుస్తున్నాయి. అయితే తనకు ఆహ్వానం అందిందనీ, తాను మాత్రం హాజరు కాలేకపోయానని మస్క్ చెప్పటం కొసమెరుపు. మస్క్‌కు నిజంగానే ఆహ్వానం అందిందా లేదా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉన్నది.

## సమ్మెలోని కార్మికులకు బోయింగ్ బెదిరింపులు





**కొత్తవారిని నియమిస్తామంటూ ప్రకటనలు**

సెయింట్ లూయిస్ : అమెరికాలోని ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్ పరిశ్రమలో కార్మికులు తమ సమ్మెను మరింత ఉధృతంగా కొనసాగిస్తున్నారు. గత నెల 4న సమ్మె మొదలైనప్పటి నుంచి బోయింగ్ వివిధ రూపాల్లో బెదిరింపులకు దిగుతోంది. శ్రమజీవులు మాత్రం తమ సమస్యలు పరిష్కరించేదాకా సమ్మె విరమించేది లేదంటూ పోరుపంథా కొనసాగిస్తున్నారు. దీంతో సమ్మెలో ఉన్న కార్మికులందరినీ తొలగించి, వారి స్థానంలో కొత్తవారిని తీసుకుంటామని బోయింగ్ సంస్థ గురువారం ప్రకటించింది. ఈ నెల 16 నుండే కొత్త వారిని నియమిస్తామని బెదిరించింది.

ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ మెషినిస్ట్స్ అండ్ ఏరోస్పేస్ వర్కర్స్ డిస్ట్రిక్ట్-837 ( ఐఎఎం ) సంఘం నేతృత్వంలో 3500 మంది కార్మికులు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత , ఆరోగ్య సంరక్షణ తదితర డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారు. అయితే బోయింగ్ యాజమాన్యం కార్మికుల డిమాండ్లను అంగీకరించకుండా ఏకపక్షంగా నాలుగేళ్ల ఒప్పందాన్ని ప్రకటించింది. దీన్ని ఓటింగ్ ద్వారా కార్మికులు తిరస్కరించారు. తమ నైపుణ్యాన్ని , దేశ రక్షణలో తమ శ్రమను గుర్తించాలని వారు కోరుతున్నారు. ఈ సమ్మెతో అమెరికా రక్షణ వ్యవస్థకు అత్యంత కీలకమైన ఎఫ్-15 యుద్ధ విమానాలు, టి-7ఎ, ఎఫ్/ఎ-16, ఎంక్యూ-25 డ్రోన్ రిఫ్యూలింగ్ వంటి అధునిక ఆయుధాలు, యుద్ధ విమానాల ఉత్పత్తి నిలిచిపోయింది. మరోవైపు బోయింగ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ డాన్ గిలియన్ మాట్లాడుతూ, యూనియన్ చర్చల్లో పురోగతి లేదని, కష్టమర్ల అవసరాలను తీర్చడానికి సిబ్బంది అవసరమని, సమ్మె సమయంలోనూ ఫ్యాక్టరీలు తెరిచి ఉన్నాయని, సమ్మె చేయని ఉద్యోగులు పని చేస్తున్నారని, బోయింగ్ డిఫెన్స్ యూనిట్ గత ఏడాది 23 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సంపాదించిందన్నారు. కొత్తవారిని నియమించేందకు సెప్టెంబర్ 16న జాబ్ మేళా ఉంటుందని, ఇవి తాత్కాలికమైనవి కాదు సమ్మె చేస్తున్న కార్మికుల స్థానాల్లో శాశ్వతంగా నియమిస్తామని, కంపెనీ తన ప్రతిపాదనలను మార్చడానికి సిద్ధంగా ఉంది, కానీ ఆర్థిక అవసరాలకు అనుగుణంగానే మార్పులు చేస్తామని తెలిపారు. మరోవైపు యూనియన్ అంతర్జాతీయ అధ్యక్షుడు బ్రియాన్ బ్రయంట్ బోయింగ్‌ను తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే కంపెనీ చాలా ఆడర్లు రద్దు చేసుకుందని, అనుభవజ్ఞులైన కార్మికులను విశ్వాసంలోకి తీసుకోకుండా కొత్తవారిని తీసుకుంటామని యాజమాన్యం రెచ్చగొడుతుందని విమర్శించారు., 5 వేల డాలర్ల సైనింగ్ బోనస్‌ను తొలగించడం సరికాదన్నారు..కార్మికుల డిమాండ్‌లు అంగీకరించేందకు యాజమాన్యం అనేక సాకులు చెబుతుందని. ఈ ఏడాది రెండో త్రైమాసంలో నష్టాలు కూడా తగ్గాయని, తమ డిమాండ్‌లు యాజమాన్యం అంగీకరించే వరకు సమ్మె కొనసాగుతుందని ఆయన ప్రకటించారు.

SAI BALAJI DIGITALS PVT LTD

## ఎర్రకోటకే కన్నం .. రూ.కోటి విలువైన కలశం మాయం..!



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలుపడ్డారు%ా% ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో %ా% కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీవీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

**మత ఆచార సమయంలో దొంగతనం ..**

ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు.

మిగతాది 3వ పేజీలో

## స్నేహితుడిపై ప్రతీకారం కోసం.. ముంబయికి బాంబు బెదిరింపు..!



న్యూఢిల్లీ : దేశంలో జననాల రేటు తగ్గినట్లు సర్వే తెలిపింది. భారతదేశ జనన రేటు (సిబిఆర్) జనాభాలో ప్రతి వెయ్యిమందికి ఒక ఏడాదిలో జన్మించే చిన్నారుల సంఖ్యను సిబిఆర్‌గా లెక్కిస్తారు. 2022లో 19.1శాతం ఉండగా, 2023లో 18.4కి పడిపోయింది. 2022తో పోలిస్తే ఏడు పాయింట్లు తగ్గినట్లు తాజా శాంపిల్ రిజిస్ట్రేషన్ స్టాటిస్టికల్ సర్వే తెలిపింది. దేశంలోని మొత్తం సంతానోత్పత్తి రేటు (టిఎఫ్ఆర్) రెండేళ్లలో మొదటిసారి 2023లో 1.9కి పడిపోయింది. 2021, 2022లో భారతదేశ టిఎఫ్ఆర్ 2.0 వద్ద స్థిరంగా ఉంది.

ఈవారం భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం విడుదల చేసిన నివేదిక ప్రకారం.. బీహార్‌లో సిబిఆర్ అత్యధికంగా 25.8 గా, తమిళనాడులో అత్యల్పంగా 12గా ఉంది. పెద్ద రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో బీహార్ అత్యధిక టిఎఫ్ఆర్ (2.8)గా ఉండగా, ఢిల్లీలో అత్యల్పంగా 1.2గా నమోదైంది. 18రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు 2.1 భర్తీస్థాయి టిఎఫ్ఆర్ కంటే తక్కువ టిఎఫ్ఆర్‌ను నివేదించాయని నివేదిక హైలెట్ చేసింది.

దేశంలో ముడి మరణాల రేటు 2023లో 6.4గా ఉందని, ఇది 2022తో పోలిస్తే 0.4పాయింట్ల తగ్గుదల అని నివేదిక పేర్కొంది. 2020-2022 మరియు 2021-2023 మధ్య కాలంలో శిశు మరణాల రేటు జాతీయ స్థాయిలో 1పాయింట్ తగ్గింది.నాలుగేళ్లు ఆలస్యంగా ఈ ఏడాది మేలో 2021 ఏడాదికి సంబంధించి సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సిఆర్ఎస్), నమూనా రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్), మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ (ఎంసిసిడి) నివేదికలను ఆర్‌జిఐ విడుదల చేసింది. జూన్‌లో 2022కి సంబంధించి ఎస్ఆర్ఎస్, సిఎస్ఆర్, ఎంసిసిడి డేటాను విడుదల చేసింది. 2023కి సంబంధించి ఎస్ఆర్ఎస్ నివేదికను వెల్లడించినప్పటికీ, సిఆర్ఎస్, ఎంసిసిడి డేటాలను వెబ్‌సైట్‌లో పొందుపరచలేదు.

ఎస్ఆర్ఎస్ 2023 నివేదిక ప్రకారం.. దేశంలో వృద్ధుల నిష్పత్తి (60 ఏళ్లు పైబడిన వారు) ఒక సంవత్సరంలో 0.7 శాతం పాయింట్లు పెరిగి జనాభాలో 9.7శాతానికి చేరుకుంది. కేరళలో వృద్ధుల జనాభా 15శాతం ఉండగా, అత్యల్పంగా అస్సాం (7.6శాతం), ఢిల్లీ (7.7శాతం), జార?ండ్ (7.6శాతం ) ఉన్నట్లు నివేదిక తెలిపింది.

# నిర్విఘ్నం -నిమజ్జనం



- కన్నుల పండుగగా ఖైరతాబాద్ గణేష్ శోభాయాత్ర
- ప్రజలతో కిక్కిరిసిన ట్యాంక్‌బండ్ పరిసరాలు

హైదరాబాద్ బ్యూరో : హైదరాబాద్ భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగుతోంది. నవ రాత్రులు ప్రత్యేక పూజలందుకున్న గణనాథులు డప్పు దరువులు, జానపద కళాజాతాలు, తీన్మార్ ఆటలు, పాటలు.. నడుమ మండపాల నుంచి సాగరసంగమానికి తరలిరావడంతో ట్యాంక్‌బండ్ పరిసరాలు జనంతో కిక్కిరిసిపోయాయి. శనివారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన 59 అడుగుల ఖైరతాబాద్ బడా గణేష్ శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఎన్‌టిఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద ఖైరతాబాద్ బడా వినాయకుడు సాగర్ ప్రవేశం చేశారు. ప్రసిద్ధ బాలాపూర్ గణపతిని రాత్రి ఏడు గంటల ప్రాంతంలో క్రేన్ నెంబర్ 12 వద్ద నిమజ్జనం చేశారు. బాలాపూర్ గణేష్ లడ్డును ఈసారి కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ. 35 లక్షలకు దక్కించుకున్నారు. సామూహిక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. 30 వేల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డిజిపి జితేందర్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు

మిగతాది 3వ పేజీలో


## చదువుతో పాటు విదేశీ భాషల్లో శిక్షణ

- సీడాప్‌తో 50వేల మందికి విదేశీ ఉద్యోగాలు
- విద్యాశాఖ మంత్రి లోకేష్



అమరావతి బ్యూరో : చదువుతో పాటు విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవపల్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్(సీడాప్), ఇండో యూరో సింక్రనైజేషన్ అండ్ జర్మన్ హెల్త్ కేర్ సంయుక్త భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్లేస్‌మెంట్ పథకం కింద జర్మనీలో 14 మంది నర్సింగ్, హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్‌కు కాల్ లెటర్స్ అందాయి. ఈ విద్యార్థులు మంత్రి లోకేష్‌ను ఉండవల్లిలో శనివారం కలిశారు. తొలిబ్యాచ్ కింద సీడాప్ ద్వారా 171 మందికి శిక్షణ ఇవ్వగా ఇప్పటికే 40 మంది ఎంపికయ్యారని తెలిపారు. అంతర్జాతీయస్థాయి ఉద్యోగ అవకాశాలను రాష్ట్ర యువత అందిపుచ్చుకోవాలన్నదే సిఎం గారి లక్ష్యమని చెప్పారు. జర్మనీ వెళ్తున్న 14 మంది 10 మందికి స్ఫూర్తిగా నిలవాలని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా సీడాప్-ఓంక్యాప్ ద్వారా విదేశీ భాషల్లో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ ప్రధాన హామీ ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాల కల్పన అని తెలిపారు. ఈ లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.నైపుణ్యపోర్టల్‌ను ఈ నెలలోనే ప్రారంభించబోతున్నామని చెప్పారు. మహిళలను గౌరవించేల కెజి టు పిజి కరిక్యులమ్‌లో మార్పులు తేస్తున్నామని తెలిపారు. మహిళలను కించపరిచే సినిమాలను సైతం విడుదల కాకుండా అడ్డుకోవాలన్నదే తమ అభిమతమని చెప్పారు.

## పరకాలలో ఖాళీగా ఉన్న స్థలంలో చెత్తచెదారం పట్టించుకోని కమిషనర్



**తెలుగు గళం న్యూస్, పరకాల, సెప్టెంబర్ 06**

పరకాల పట్టణంలోని 19వ వార్డులో వాటర్ ట్యాంక్ ఏరియాలో ఖాళీగా ఉన్న స్థలంలో పందులు,ఆవులు చెత్తచెదారం ఉన్నందున ఎన్నో సార్లు కమిషనర్ కీ పిర్యాదు చేయడం జరిగింది.కమిషనర్ ఒక్కసారికూడా ఆ వార్డును సందర్శించిన దాఖలాలు లేవు. చుట్టూ పక్కల ఉన్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారు దోమలు ఎక్కువైపోయాయి.ఇప్పటికే జ్వరాల తీవ్రత పెరిగిపోయి ఒక్కక్క ఇంట్లో కుటుంబం మొత్తం జ్వరాలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో వార్డులో ఇలాంటి దుస్థితి.ఇప్పటికైనా కమిషనర్ దీనిమీద చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజల యొక్క విన్నపం.

## ఘనంగా గణపతి నిమజ్జనం





**మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్**

భక్తులతో నవరాత్రులలో ఘనంగా పూజలందుకున్న గణనాథుడి నిమజ్జనం వేడుకలు కోలాహలంగా నిర్వహించారు,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం తోపాటు ఊరూరా గణపతి నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో కోలాహలంగా నిర్వహించారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది.మహిళల కోలాటాలు,డప్పు చప్పుల్లతో భక్తులు బారీగా హాజరై పట్టణ వీధుల్లో ర్యాలీగా శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఆర్ సత్తి రెడ్డి మాట్లాడుతూ గణపతి నీ భక్తి శ్రద్దలతో పూజించి కోరిన కోర్కెలు తీర్చాలని, అందరూ ఆరోగ్యంగా, సుభిక్షముగా ఉండాలని, అన్ని విఘ్నాలు తొలగిపోయి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నామనన్నరు,మాకుల చెరువు దగ్గర నిమజ్జనం చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు,అంతకుముందు గణేషుడి లడ్డు వేలంపాట నిర్వహించగా 61 వేల రూపాయలకు కరుణాకర్ రెడ్డి ఝాన్సీ దంపతులు,51 వేల రూపాయలకు రావుల సుమంత్ రెడ్డి లావణ్య దంపతులు, దక్కించుకున్నారు. లక్కీ డ్రా ద్వారా గందసిరి సునీత రమేష్ గౌడ్ దంపతులు దక్కించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆర్ సత్తి రెడ్డి, నీరంజన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,దోమల సత్య శ్రీనివాస్, ఉడుగుల శ్రీను,కృష్ణ,భద్రీ,సాగర్,కార్తీక్,ఉపేందర్,సురేష్,సోమిరెడ్డి, రామ చంద్రయ్య,రేపల యాదయ్య, ఉపేందర్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో ఘనంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

### మీలాద్ ఉన్ నబి సందర్భంగా మీలాద్ కమిటీ సభ్యులు ఇద్గా మస్జీద్ వద్ద ఖీర్ పంపిణి




**తెలుగు గళం న్యూస్, పరకాల, సెప్టెంబర్ 06**

మీలాద్-ఉన్-నబి వేడుకలు అంగరంగ వైభవంగా: మస్జీద్ వద్ద భారీ ఖీర్ ప్రసాదం

ఈ సంవత్సరం కూడా ప్రతి సంవత్సరం జరుగుతున్నట్లుగా, షనివారం మీలాద్-ఉన్-నబి, సమస్త ముస్లిం మైనారిటీ మరియు సమాజ సభ్యులందరికీ ఆనందం నింపే సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగింది. మస్జీద్ వద్ద మీల్?ఆద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 3,000 మందికి ఖీర్ పాయసం అందించడం జరిగింది. కార్యక్రమం ప్రారంభంలో మస్జీద్ లో ప్ర????నలు, నాజ్ లోయన గీతాలు మరియు ప్రార్థనలతో పవిత్రత, ఉత్సాహం కొనసాగించబడింది. తరువాత, ముస్లిం సోదరులు ఎంతో శ్రద్ధతో ఖీర్ ప్రసాదం అందించడం, పంచుకోవడం ద్వారా సాంఘిక ఐక్యతను, అనురాగాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మీల్?ఆద్ కమిటీ సభ్యులు, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు, మరియు వివిధ సామాజిక వర్గాల వ్యక్తులు పాల్గొన్నారు. వారు సంఘటనను విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించారు. ప్రత్యేకంగా, ఖీర్ ప్రసాదాన్ని సక్రమంగా పంపిణీ చేయడం ద్వారా సామాజిక కర్తవ్యం, దానశీలతకు ప్రతీకగా నిలిచింది. మీల్?ఆద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ప్రవక్త మొహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) జీవిత మార్గదర్శకత్వం, సామాజిక ఐక్యత మరియు సహృదయతను మనలో ప్రతి రోజూ పాటించాలి. మేలాడ్ వేడుకలు కేవలం ఉత్సవం మాత్రమే కాక, సమాజంలో ప్రేమ, సహనం మరియు సేవాబావాన్ని పెంపొందించే అవకాశం అని" తెలిపారు.కార్యక్రమం అంతమందిరి ఆనందం, భక్తి మరియు సాంఘిక బాధ్యత భావంతో ముగిసింది. ఈ వేడుక ప్రతి సంవత్సరం ప్రజలందరికి సాంఘిక ఐక్యత, సానుభూతి మరియు సహకార భావాలను బలపరిచే సందర్భంగా కొనసాగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీలాద్ కమిటీ సభ్యులు, ముస్లిం మైనారిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో గణపతి లడ్డును దక్కించుకున్న మాజీ వీడీసీ చైర్మన్



**తెలుగు గళం న్యూస్, తల్లాడ సెప్టెంబర్ 6**తల్లాడ మండల కేంద్రంలో రెడ్డీస్ కాలనీలో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాన్ని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన స్థానిక భక్తులు శుక్రవారం రాత్రి గణపతి లడ్డు వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాట కార్యక్రమానికి తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ మాజీ వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి దంపతులు హాజరై వేలంలో లడ్డూను దక్కించుకున్నారు. ఒకరినొకరు పోటీపడి 6,667 రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నాడు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ వేలం పాటలో లడ్డూను దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని లంబోదరుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గరిడేపల్లి నారాయణ,మొక్క రాంబాబు,మొక్క కృష్ణార్జున్, మొక్క సత్యనారాయణ, గరిడేపల్లి సత్యం, హరీష్ రెడ్డి మొక్క నరసారావు, నరాల గోపాల్ రెడ్డి,నరసింహారావు,పెరికే రాము,ఉపేంద్ర ,బొడ్డు హర్ష, కుసుమరాజు సత్యనారాయణ, వడ్డాణపు అనిల్ లక్ష్మణ్,పాల్గొన్నారు.

## జమలాపురం వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న లక్ష్మీ గణపతి రియల్ ఎస్టేట్ బృందం.



**తెలుగు గళం న్యూస్**

తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామిని తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, పద్మావతి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి సతీసమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని స్వామిని వేడుకున్నట్లు కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగాలని, తమ లక్ష్మీ గణపతి రియల్ ఎస్టేట్ సంస్థ ప్రజలకి తమ సేవలు విస్తృతం గా అందించాలని, దీనికి ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని, స్వామి దయతో వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లాలని కోరుకున్నారు.


## పరకాలలో కుడా చైర్మన్ ఇనగాల పుట్టినరోజు వేడుకలు



**తెలుగు గళం న్యూస్, పరకాల, సెప్టెంబర్ 06**

కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పరకాలలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో వెంకట్రాంరెడ్డితో కేక్ కట్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరకాల కాంగ్రేస్ పార్టీ నాయకులు బొచ్చు.రాజేష్, చిట్టిరెడ్డి వెంకట్ రెడ్డి,చిన్నాల గోనాద్,మడికొండ సంపత్,బొచ్చు చందర్,మహమ్మద్ షఫీ,మహమ్మద్ అలీ,పాలకుర్తి శ్రీనివాస్,లక్కం వసంత కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ పరిశీలించిన ఆరోగ్యశాఖ అధికారి ఏ అప్పయ్య




**తెలుగు గళం న్యూస్ అయినవోలు /6సెప్టెంబర్**

హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్నటువంటి అవుట్ రీచ్ వ్యాక్సినేషన్ పనితీరును మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సేవల గురించి తెలుసుకోవడం జరిగింది. వాక్సినేషన్ కార్యక్రమ తీరు, సింగారం, ఒంటిమామిడిపల్లి, రాంనగర్, కక్కిరాలపెల్లి, గ్రామాలలో జరుగుతున్న వ్యాక్సినేషన్, ఎస్ ఏ ఎం , ఎం ఏ ఎం పిల్లల వివరాలు ఏం ఆన్ సి రిజిస్ట్రేషన్ ,మరియు ఫీవర్ సర్వే డ్రై డే కార్యక్రమాల గురించి తెలుసుకొని పలు సూచనలు ఇవ్వడం జరిగినది.వీరితోపాటుగా పల్లె దవఖాన వైద్యాధికారి డాక్టర్ సరిత, స్టాఫ్ నర్సెస్, సరిత, సుజాత,మమత, హెచ్ ఈ ఓ శ్రీనివాస్ ,హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ , హెల్త్ అసిస్టెంట్లు, ఫాస్సిదిన్, సతీష్, , ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

**తెలుగు గళం హన్మకొండ న్యూస్**



హైదరాబాద్ లోఉన్న తెలంగాణ టిడిపి భవన్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి గురుపూజోత్సవం రాష్ట్ర టిడిపి పార్టీ అనుబంధ సంఘ సంస్థతెలుగునాడుఉపాధ్యాయఉద్యోగ సంఘం అధ్యక్షులు ముంజ వెంకట రాజం గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి టిడిపి జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు శ్రీ బంటు వెంకటేశ్వర్లు హాజరై మరియు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తో ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హాజరైన ఉపాధ్యాయులులతో సన్మాన గ్రహీతలతో అనంతరం అధ్యక్షులు ముంజ వెంకట్రారాజంగౌడ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణనన్ సెప్టెంబర్ 5 1888 తిరుపతి సమీపంలో తిరుత్తని గ్రామం లో సర్వేపల్లి సీతమ్మ - వీరస్వామి పుణ్య దంపతులకు జన్మించారని అనేక ఉన్నత విద్యలు అభ్యసించి లెక్చరర్ గా ప్రొఫెసర్గా ఆంధ్ర యూనివర్సిటీ యూనివర్సిటీ ఫౌండర్ గా కలకత్తా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా బెనారస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ గా సోవియట్ యూనియన్ లో భారతదేశ రాయబారిగా భారత ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా సేవలు అందించిన వ్యక్తి ఆయన చేసిన సేవలకు భారతరత్న అవార్డు కూడా కేంద్ర ప్రభుత్వ ఇవ్వడం జరిగినది. 1972లో ఎన్టీ రామారావు బడిపంతులు సినిమా తీశారని మార్చి 29లి3లి 1982నెలల్లో తెలుగుదేశం పార్టీ ఏర్పాటుకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ప్రేరణ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్టీరామారావు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ఉన్నఅప్పుడు ప్రతి సంవత్సరం డీఎస్సీలో నిర్వహించారని ఉపాధ్యాయుల రిక్రూట్ మెంట్ జరిగేదని అని నారా లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్లో విద్యాశాఖ మంత్రి ఉంటూ విద్యాశాఖను అభివృద్ధి పరుస్తూ ఉపాధ్యాయుల సమస్యలను తీరుస్తూ ఉమ్మడి రాష్ట్రంలలో టిడిపి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు వారికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ కల్పించి అండగానిలుస్తున్నారని తెలంగాణ ప్రభుత్వంనికివిజ్ఞప్తి చేస్తూ 317జీవోను రద్దు చేయాలని ఇటీవల గౌరవ తెలంగాణ హైకోర్టు తీర్పు ఆధారంగా పాత పెన్షన్ విధానాలను అమలు పరచాలని కోరినారు. నేను ఉపాధ్యాయ వృత్తి చేపట్టడానికి చంద్రబాబు నాయుడు కారకుడు అని చంద్రబాబు నాయుడు రుణం తీసుకోవడం కోసం నేను గత పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర తెలుగు నాడు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘంఅధ్యక్షులుగా పనిచేస్తున్నానని నేను ఉపాధ్యాయ వృత్తి చేపట్టే సమయంలో పాఠశాల రద్దయిందని ఆ పాఠశాలనురీ ఓపెన్ చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పిల్లలకు కావాల్సిన అవసరాలు మరియు పాఠశాల అభివృద్ధి కోసం దాదాపు ఏడు సంవత్సరాలు రెండు లక్ష రూపాయలు వచ్చిన జీవితం డబ్బులతో ఖర్చు చేయడం జరిగింది నేను చేసిన సేవలకు నన్ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి నాకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జిల్లా స్థాయి మరియు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయస్థాయి అవార్డులు ఇచ్చారని తెలిసేసినారు. అనంతరం హాజరైన ఉపాధ్యాయులకు ముఖ్య అతిథితో మరియు పార్టీ నాయకులు మరియు రాష్ట్ర తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ నాయకులను కలుపుకొని టీచర్ లకు శాలువా సర్టిఫికెట్ మెమొంటలతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు అజ్మీర రాజు నాయకు సంధ్యపోగు రాజశేఖర్ పోలంపల్లి అశోక్ వేజెల్ల కిషోర్ బాబు ముత్తినేని సైదేశ్వర రావు యాదిలాల్ జలమోని రవీందర్ రత్నాకర్ రావు స్వాతి చౌదరి వెంకటేష్ గౌడ్ రాములు యాదవ్ రాష్ట్ర తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు నెట్టెం నాగేంద్ర చౌదరి అజయ్ కార్తీక్ గంద్ర జ్యోతి శ్రీదేవి పావని సంధ్య కిరణ్ మరియు సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు కూడా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేసినారు.

## భవన నిర్మాణ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

### -సిఐటియు జిల్లా కార్యదర్శి అరూరి కుమార్




**తెలుగు గళం న్యూస్ వరంగల్ సెప్టెంబర్ 6**

సెప్టెంబర్ 9న జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులైన తాపీ మేస్త్రీలు కార్మికులు పెయింటింగ్ మేస్త్రీలు కార్మికులు సెంట్రింగ్ కార్మికులు ఐరన్ రాడ్ బెండింగ్ టైల్స్ మట్టి పని ఇసుక కంకర ట్రాక్టర్ మట్టి కార్మికుల ప్రతినిధులను హాజరై జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పిలుపునిచ్చారు.శనివారం రోజునసిఐటియు బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ మరియు భవన నిర్మాణ కార్మికుల వరంగల్ నగర సమావేశం వరంగల్ రామన్నపేట సిఐటియు కార్యాలయం లో నగర అధ్యక్షుడు మార్గం కిరణ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యతిథిగా జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 9న ఉదయం 10:00 గంటలకు వరంగల్ నగరంలో ఉర్సు గుట్ట రోడ్ లో గల రామ సురేందర్ భవన్లో తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆదర్ కాన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్( సిఐటియు అనుబంధం) వరంగల్ జిల్లా మహాసభ నిర్వహించబడుతుందని ఈ మహాసభకు ముఖ్యతిథులుగా రాష్ట్ర కార్యదర్శికోటం రాజు మరియు రాష్ట్ర,జిల్లా నాయకులు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుండి ప్రతినిధులుగా వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొంటున్నారు.వరంగల్ జిల్లా మహాసభలలో భవన నిర్మాణ కార్మికులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనేక కార్మిక పోరాటాలతో సాధించుకున్న కార్మిక సంక్షేమ బోర్డును పరిరక్షించాలని,భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద మరణ ఎక్స్గ్రేషియో సహాయమును ఆరు లక్షల 30 వేల ను 10 లక్షలు,సాధారణ మరణ సహాయం ఒక లక్ష నుండి 2 లక్షల 30 వేలు రూపాయలు పెంచడాన్ని పూర్తిగా స్వాగతిన్తున్నామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇది సిఐటియు మరియు కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న ఫలితమేనని అన్నారు,కార్మికులకు అందించే ఎక్స్గ్రేషియాను పెంచి అనంతరం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసే పద్ధతులు కార్మికులను లేబర్ కార్డుల రెన్యువల్ లలో సాంకేతిక పరమైన లోపాలు ఆసరా చేయించుకొని అనేకమంది కార్డులు తొలగించే పరిస్థితులు తీసుకొస్తే అవసరమైతే మరో సారీ కార్మికుల పక్షాన పెద్ద ఉద్యమాన్ని చేపడతామని పేరుతోనుంచిపెంచి సంక్షేమ బోర్డును బలహీనపరిచే,55 సంవత్సరాలు దాటిన వృద్ధ భవన నిర్మాణ కార్మికులకు 9,000 పెన్షన్ సహాయం అందించే విధానాన్ని తీసుకురావాలని,ఈ డిమాండ్ల పైన పోరాడేందుకు ఉద్యమ కార్యాచరణ ను ఈ మహాసభల్లో రూపొందించబడుతుంద ని కావున భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో కోశాధికారి నమిల్ల కుమారస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు రామగిరి సతీష్,పొడిశెట్టి కుమారస్వామి,వాసాల రాజశేఖర్,కొమరయ్య,బాబు,రాజు శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి



**తెలుగు గళం న్యూస్ ధర్మసాగర్ (తెలుగు గళం) సెప్టెంబర్ 6**

ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన గొట్టుముక్కుల కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ధర్మసాగర్ మండల బిఆర్ఎస్ ఇంచార్జ్ నారాయణగిరి మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్ట వెంకట్రాజం,యూత్ అధ్యక్షుడు దాసరి రాజ్ కుమార్ టిఆర్ఎస్ నాయకులు కొత్తకొండ కుమార్,అప్పని రామకృష్ణ,లింగయ్య తదితరులు పరామర్శలు పాల్గొన్నారు

## ముదిరాజ్ కి అవార్డు ప్రదానం




**తెలుగు గళం న్యూస్**

53 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ వాళ్ళు బాలగంగాధర్ తిలక్ పేరు మీద సనాతన యూనిటీ అవార్డు ఇచ్చారు. హ్యూమన్ రైట్ ప్రతినిధులు సురేందర్, వేణు మాధవ్, నాగరాజ్ కలిసి చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షునికి విన్న ముదిరాజ్ కి అవార్డు ప్రదానం చేశారు

## ఘనంగా గణపయ్య నిమజ్జనం

**మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలోని డీలర్ బజార్ లో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహ దాత రాంపల్లి చిన్న వెంకన్న గౌడ్ లక్ష్మి దంపతులు గణేష్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం గణపతికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి గణపతి శోభ యాత్ర ప్రారంభించారు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే గణపతి నవరాత్రులలో మహిళలు,భక్తులు గణపతిని భక్తిశ్రద్దలతో పూజించి కోరిన కోరికలు తీర్చాలని స్వామివారి వేడుకుంటామన్నారు.గణపతి నిమజ్జనం సందర్భంగా గణపతికి ఇష్టమైన అన్ని రకాల నైవేద్యాలు సమర్పించి హంగు ఆర్భాటాలతో అలంకరణ చేసి మహిళలు కోలాటాలు ఆడుతూ యువకులు,పెద్దలు, చిన్నపిల్లలు,రంగులు చల్లుకుంటూ డీజే చెప్పులతో నృత్యాలు చేస్తూ టపాసులు కాలుస్తూ ఆనందంగా గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం చేపట్టి గ్రామ ఏటీ లో గణపతి నిమజ్జనం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపెల్లి బుచ్చి రాములు,ఈరగాని ఉపేందర్ గౌడ్,రాంపల్లి నాగన్న గౌడ్,రాంపల్లి రవి గౌడ్,ఈరాగాని వెంకన్న రాజయ్య,(ఉపేందర్ మల్లయ్య)చిర్ర లింగయ్య గౌడ్,బొమ్మగాని భిక్షం,రాంపల్లి రాఘవులు గౌడ్,గణేష్ కమిటీ యూత్ సభ్యులు దోమల కృష్ణ,తాళ్ళ కార్తీక్,రాంపల్లి సూర్య కుమార్, సాయి, ఈరగని వంశీ, రాంపల్లి మనీ గౌడ్,ఈరగాని మనీ,విజయ్ గౌడ్, పోలీజు సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చెంచుపల్లి ప్రధానోపాధ్యాయులు దుస్స సధాకర్

**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ**



ఉమ్మడి రేగొండ మండలం చెంచుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ 2025 సంవత్సరానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ సమక్షంలో జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవములో సమక్షంలో జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవములో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును దుస్స సుధాకర్ అందుకున్నారు. చెంచుపల్లె పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న దుస్స సధాకర్ అంకితభావం వృత్తినిబద్ధత కలగలిసిన ఉపాధ్యాయుడని అవార్డు తీసుకుంటున్న శుభ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. అవార్డు గ్రహీత సుధాకర్ ను పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు రేగురి సుభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుసునవు కిరణ్ కుమార్,ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి,కామెడీ సతీష్ రెడ్డి,సూదం సాంబమూర్తి,బిల్లా రఘునాథరెడ్డి,కుసుమ వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

# తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఒక సంవత్సరం పూర్తి

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత రాజనాల శ్రీహరి

**తెలుగు గళం వరంగల్,సెప్టెంబర్ 06**



తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.మహేష్ కుమార్ గౌడ్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు.ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను గ్రామ స్థాయి నుంచి మండలాలు,డివిజన్లు,జిల్లాల వరకు విజయవంతంగా తీసుకెళ్లడంలో ఆయన విశేష కృషి చేశారని ప్రశంసలు కురిపించారు.రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆశీస్సులు,కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులు,జాతీయ నాయకులు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆశీస్సులతో మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రిగా అవతరించాలని ప్రజలతో పాటు కాంగ్రెస్ శ్రేణులు కూడా ఆకాంక్షిస్తున్నాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాజనాల శ్రీహరి మాట్లాడుతూ..బడుగు-బలహీన వర్గాలకు అవకాశం రావాలని,బీసీ నినాదం మేరకు తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రి కావాలని కోరారు.

# ప్రశాంతంగా వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలి

## యువత ప్రతిభాపాటవాలను అలవర్చుకొని సన్మార్గంలో సమాజహితం కోసం పని చేయాలి

## డీసిపి రాజా మహేంద్ర నాయక్



**తెలుగు గళం న్యూస్ జనగామ**

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రజలందరూ ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఐక్యంగా నిమజ్జన కార్యక్రమాలను జరుపుకోవాలని నేటి సమాజ పరిస్థితులలో యువత పెడ ధోరణిలకు చెడు అలవాట్లు వ్యసనాలకు పోకుండా చదువు క్రీడలు వ్యాయామం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచి ఉన్నతమైన మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని వరంగల్ వెస్ట్ జోన్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా మహేంద్ర నాయక్ గారు యువతను,ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం రోజున జనగామ పట్టణంలోని ఐదో వార్డు డబుల్ బెడ్ రూమ్ ఎసిరెడ్డి నగర్ కాలనీలో గణేష్ నిమజ్జన ఉత్సవాలలో పూజ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ..గణేష్ నవరాత్రుల ఉత్సవాలు కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా తొమ్మిది రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటలతో పాటలతో నవరాత్రుల ఉత్సవాలు ప్రజలందరూ జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా మద్యం సేవించి ఎలాంటి ఘర్షణలు పెట్టుకోరాదని ప్రజలందరూ నిమజ్జన సందర్భంగా చెరువుల వద్ద కుంటల వద్ద చిన్న పిల్లలను చెరువుల వద్దకు తీసుకు వెళ్ళకుండ తగు జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని వారు కోరారు. ఆయనతోపాటు జనగామ టౌన్ సిఐ దామోదర్ రెడ్డి ఎస్సైలు రాజేష్ చెన్నకేశవులు మరియు జోగు ప్రకాష్ సుంచు విజేందర్ బూడిది ప్రశాంత్ పాము బిక్షపతి ధరావత్ మహేందర్ రాగల్ అంజయ్య మారబోయిన శివ తాండ్ర రాజు ఆత్కూరి ఎల్లయ్య బూడిది సంపత్ కర్రె గౌతమ్ భాస్కర్ కళ్యాణ్ ఉప్పలయ్య పందిళ్ళ కళ్యాణి పల్లె లలిత బూడిది అంజమ్మ బిట్ల లక్ష్మి విజయ అశోకు బాలకృష్ణ మదన్ కుమార్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడుసంపూర్ణచంద్రగ్రహణం


## పలు ఆలయాలు తాత్కాలిక మూసివేత



**తెలుగు గళం న్యూస్** తిరుమల : సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా తిరుమలలోని శ్రీవారి ఆలయంతోపాటు రాష్ట్రంలోని పలు ఆలయాలను ఆదివారం తాతాల్కికంగా మూసివేయనున్నారు. యాత్రికు ల దర్శనాలను నిలిపివేయనున్నారు. ఆదివారం రాత్రి 9.50 నుంచి సోమవారం వేకువజామున 1.31 గంటల వరకూ చంద్రగ్రహణం ఉండ నుంది. గ్రహణం విడిచాక శుద్ధి అనంతరం దర్శనాలను పునరుద్ధరించ నున్నారు. విజయవాడ కనకదుర్గ ఆలయం, శ్రీశైలం, అన్నవరం ఆలయాలను కూడా తాత్కాలికంగా మూసివేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సోమవారం తెల్లవారుజామున మూడు గంటల వరకూ తిరుమల శ్రీవారి ఆలయంలో దర్శనాలను నిలిపివేయనున్నట్టు టిటిడి తెలిపింది. ఆదివారం ఆర్జిత సేవలు, గరుడసేవ, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను, సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్టు పేర్కొంది.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

## ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు



**తెలుగు గళం న్యూస్** 10న అనంతపురంలో నిర్వహించనున్న సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమాన్ని కూటమి నాయకులందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. అనంతపురం జిఎంఆర్ ఇంద్రప్రస్థ వద్ద జరిగే బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల నాయకులు శనివారం పరిశీలించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డా౹౹పి.నారాయణ, ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు సంయుక్తంగా సభా వేదిక, ఇతర పనులను పరిశీలించారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, బండారు శ్రావణి, ఎంఎస్.రాజు, పల్లె సింధూర రెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్, రాష్ట్ర నాయకులు

# తెలుగు రాష్ట్రాల్లో రజక స్త్రీలకు రక్షణకరువైందన్న గోపి రజక



ప్రజాసంక్షేమ ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన వారు కోటి మహిళా కళాశాల పేరు మార్చి వీరనారి చాకలి ఐలమ్మ కోటి మహిళా విశ్వవిద్యాలయం అని ప్రకటించి తన చిత్తశుద్ధిని చాటుకున్నారని గోపి రజక అన్నారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు వెంకటప్ప అధ్యక్షతన 6-9-2025 శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రజక వృత్తి చేస్తున్న మహిళలకు భద్రత లేకపోగా వారిపై హత్యలు అత్యాచారాలు చేస్తున్న సంఘటనలు అడపాదడపా రాష్ట్రంలో చూస్తున్నాం అంతే కాకుండా అగ్రకులాల వారి ఇంట్లో ఉతకడానికి వెళ్ళినప్పుడు కొన్ని సందర్భాల్లో దొంగతన ఆరోపణ కేసులు కూడా పెడుతున్నారు కాబట్టి వృత్తి చేస్తున్న మహిళలకు భద్రత కల్పించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కొత్తవలసలో రజక మహిళను హత్య చేయడమే కాక మొత్తం కుటుంబాన్ని తీవ్రంగా కొట్టడం జరిగింది పోలీసులు నిందితులపై కేసులు నమోదు చేయకుండా కాలయాపన చేయడం దేనికి సంకేతం సమాజంలో సేవా చేసే మాకు రక్షణ లేకపోవడం చాలా విడ్డురంగ ఉందన్నారు.వృత్తికి తగ్గ ఫలితం రావడం లేదు కాబట్టి మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు .

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ మాట్లాడుతూ కులవృత్తి చేస్తున్న ఇంటి యజమాని చనిపోతే జీవిత భీమా కింద 10 లక్షల రూ.లు కుటుంబానికి ఇవ్వాలని కోరారు. రజక మహిళలు చైతన్యం కావాలని పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.

కార్యక్రమంలో బీమప్ప,హన్మంతు, మహిపాల్,శ్యామప్ప , విఠల్, కిష్టప్ప,బసప్ప సాయిలు,నర్సిములు,ఆనందమ్మ ,మణమ్మ,రుక్కమ్మ,కాసమ్మ సుందరమ్మ, చంద్రమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# ఫీజు దాహం.. చదువు దూరం..



చిలకలూరిపేట : ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ధనదాహంతో ముగ్గురు విద్యార్థినులు చదువుకు దూరమయ్యారు. రూ.లక్ష కడితేనే ధ్రువపత్రాలు ఇస్తామని చెప్పడంతో మరో పాఠశాలలోనైనా చదివించుకునే వీలులేకుండా పోయింది. ఇప్పటికే పీకల్లోతు కుటుంబ, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న తల్లి ఇప్పుడు తన పిల్లల చదువులు ఎలాగని ఆవేదనకు గురవుతోంది. చిలకలూరిపేట పట్టణం దాసరి కాలనీకి చెందిన మధులతకు కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గోరంట్ల నరేంద్రకుమార్‌తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి సింధూరి, సాక్షిత, చైత్ర అనే ముగ్గురు కుమార్తెలున్నారు. వీరిని నందిగామలోని సిద్ధార్థ హైస్కూలులో చేర్పించారు. 2023 విద్యాసంవత్సరంలో పెద్ద కుమార్తె సింధూరి 7వ తరగతి, రెండోకుమార్తె సాక్షిత 4వ తరగతి, చైత్ర 2వ తరగతిలో చేరారు. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో 2023 డిసెంబర్లో మధులత తన ముగ్గురు కుమార్తెలతో చిలకలూరిపేటలోని పుట్టింటికి చేరడంతో పిల్లల చదువు మధ్యలోనే నిలిచిపోయింది. 2024 విద్యా సంవత్సరంలో మొత్తం పిల్లలు డ్రాపౌట్‌గానే మిగిలారు. కూలి పనులు చేసుకుంటూ పిల్లల్ని పోషించుకుంటున్న మధులత ఈ ఏడాదైనా తన పిల్లల్ని చదివించాలని స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో సంప్రదించారు. పిల్లల పేర్లు గతంలో చదివిన పాఠశాలలో ఆన్‌లైన్‌లో నమోదై ఉన్నాయని, అక్కడ తొలగిస్తేనే ఇక్కడ చేర్చుకునేందుకు వీలుంటుందని చెప్పారు. దీనికోసం తల్లి నందిగామలోని పాఠశాలకు వెళ్లగా రూ.లక్ష చెల్లిస్తేనే తొలగిస్తామని యాజమాన్యం చెప్పింది. కుటుంబ, ఆర్థిక పరిస్థితులను వివరించి బతిమాలినా కనికరించలేదు. విద్యాశాఖాధికార్లను సంప్రదించినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయంలో అధికారులు కలుగజేసుకుని తన బిడ్డలకు చదువును ప్రసాదించాలని తల్లి వేడుకుంటోంది.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**తెలుగు గళం న్యూస్, స్టేషన్ ఘనపూర్ సెప్టెంబర్ 06**




సమాజంలో ఇప్పటికీ పూర్తిగా నిర్మూలించబడని ప్రధాన సమస్యల్లో బాల్యవివాహం ఒకటి.చిన్నారుల బాల్యాన్ని హరించి,వారి చదువు,ఆరోగ్యం,భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపించే ఈ సమస్యను అరికట్టేందుకు స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో ఘన్‌పూర్ స్టేషన్ గ్రామంలోని ఒయాసిస్ హై స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాల్యవివాహ నిరోధక చట్టం 2006 గురించి వివరించారు.చిన్న వయస్సులో వివాహం చేసుకోవడం వల్ల కలిగే చదువులో ఆటంకం,ఆరోగ్య సమస్యలు,మానసిక ఒత్తిడి,ముఖ్యంగా బాలికల భవిష్యత్తుపై పడే భారాలు గురించి అవగాహన కల్పించారు.స్కోప్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వేముల అజిత్ కుమార్ మాట్లాడుతూ..ప్రతి చిన్నారికి సురక్షితమైన,ఆరోగ్యకరమైన బాల్యం హక్కు. ఎవరికైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098,పోలీస్ 100 లేదా స్కోప్ సంస్థకు తెలియజేయాలి.మౌనం కాకుండా స్పందించడం ఒకరి జీవితాన్ని రక్షించగలదు అని విద్యార్థులను ప్రోత్సహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెసర సతీష్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులలో అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని,చిన్నారులు తమ కుటుంబాల్లో,గ్రామాల్లో మార్పు తీసుకురాగల శక్తి ఉన్నవారని పేర్కొన్నారు.సదస్సులో ఉపాధ్యాయులు,సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.విద్యార్థులు బాల్యవివాహాలపై ప్రశ్నలు అడగగా,నిర్వాహకులు వారి వివరాలు రహస్యంగా ఉంచబడతాయని ధైర్యం కల్పించారు.చివరగా విద్యార్థులంతా కలసి బాల్యవివాహాలకు నో అని ప్రతిజ్ఞ చేశారు.సమాజంలో పేదరికం,సంప్రదాయం,అవగాహన లోపం కారణంగా కొనసాగుతున్న ఈ సామాజిక చెడును అరికట్టేందుకు స్కోప్ వంటి సంస్థలు చేస్తున్న కృషి ప్రశంసనీయం.పాఠశాలలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు ముందుకు వస్తే ప్రతి చిన్నారికి స్వేచ్ఛ,విద్య,గౌరవంతో కూడిన బాల్యం లభించే రోజు దూరంలో లేదని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.

# విద్యార్థులపై పిడిగుద్దులు

- ఎస్ఎఫ్ఐ చలో విజయవాడపై పోలీసుల ఉక్కుపాదం
- పలువురు విద్యార్థినులకు గాయాలు



**తెలుగు గళం న్యూస్, అమరావతి బ్యూరో :** ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల సమస్యలపై గొంతెత్తిన విద్యార్థులపై రాష్ట్రప్రభుత్వం పోలీసుల చేత పిడిగుద్దుల వర్షం కురిపించింది. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరిన వారిపై కర్కశత్వం ప్రదర్శించి అరెస్టులు చేయించింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జివో 77 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ 'చలో విజయవాడ' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. విజయ వాడలో లెనిన్ సెంటర్‌కు చేరుకున్న విద్యార్థులు అక్కడి నుంచి అలంకార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చౌక్‌లోనే ధర్నా చేపట్టారు. అక్కడి నుంచి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు విద్యార్థులు బయలుదేరారు. ఈ నేపథ్యం లో విద్యార్థులను పోలీసులు అన్ని వైపుల నుంచి ముట్టడించి, ఎటూ వెళ్లనివ్వకుండా బారికేడ్లతో నిర్బంధించారు. వాటిని ఛేదించుకుంటూ విద్యార్థులు క్యాంపు కార్యాలయం వెళుతుండగా పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు గంటపాటు ఆ ప్రాంతమంగా రణరంగంగా మారింది. దొరికిన వారి ని దొరికినట్లు పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ, ఈడ్చుకుంటూ పోలీస్ వ్యాన్‌లో ఎత్తిపడేశారు. విద్యార్థినుల పట్ల అమానుషంగా ప్రవర్తించారు. కాళ్లు,చేతులు మెలిపెట్టడంతోపాటు వారి చున్నీలను లాగేశారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నానికి చెందిన విద్యార్థిని కావ్య మోచేయి విరిగింది. విజయవాడకు చెందిన యశస్వి, ఉమా సొమ్మసిల్లి పడిపోయారు. సుమారు 200 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి, వివిధ స్టేషన్లకు తరలించారు. వారిలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు పి రామ్మోహన్‌రావు, కె ప్రసన్నకుమార్, నాయకులు ఎల్‌జె నాయుడు, వెంకటేష్, రవి, పవిత్ర, జ్యోతి, సమీరా, రాజా తదితరులున్నారు.

**విద్యార్థులను పట్టించుకోని ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు**

రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అంతకుముందు జరిగిన ధర్నాలో విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేపట్టిన యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక విద్యార్థుల సమస్యల గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యారంగంలో చాలా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, పి రామ్మోహన్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు శిథిలావస్థలో ఉన్నాయని, కనీస మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. మెస్, కాస్మొటిక్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూనివర్సిటీల్లో విసిలు, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని పేర్కొన్నారు. ఎయిడెడ్ వ్యవస్థకు గుదిబండగా ఉన్న 35, 36, 42 జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**విద్యార్థులను పరామర్శించిన సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు**

పోలీసుల దాడిలో గాయపడ్డ విద్యార్థులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు పరామర్శించారు. సింగ్‌నగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కావ్య, యశస్వి, ఉమాలను వారు పరామర్శించారు. మంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, విద్యార్థినుల పట్ల అమానుషంగా వ్యవహరించడం, పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడాన్ని వి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. గాయపడిన విద్యార్థులను పోలీసులు ఆస్పత్రిలో చేర్చేందుకు కూడా తాత్సారం చేసి నిర్దయగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేసి, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, నాయకులు రమణ, సత్యబాబు తదితరులు విద్యార్థులను పరామర్శించారు.

# చంద్రబాబు సభను జయప్రదం చేయాలి

## సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**తెలుగు గళం న్యూస్ బుక్కరాయసముద్రం**



జిల్లా కేంద్రంలో ఈనెల 10వతేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' విజయోత్సవ సభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఉన్న ఫంక్షన్ హాల్లో 'సూపర్ హిట్' విజయోత్సవ సభకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి జోనల్-5 ఇన్‌ఛార్జి కోవెలముడి రవీంద్ర, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అబ్జర్వర్ పర్వీన్‌తాజ్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ బాబ్జీ, ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చాక విజయవంతంగా అమలు చేసినట్లు తెలిపారు. దీంతో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సిఎం చంద్రబాబుతోపాటు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, కూటమి నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. కావున ఈ సభకు శింగనమల నియోజకవర్గ నుంచి టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు, భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి, పసుపుల శ్రీరామిరెడ్డి, ఓబుళపతి, రవీంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పరిధిలో అనేక కుటుంబాలకు అందడం లేదని తెలిపారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు బిల్లులు మంజూరు కాకపోవడం,ప్రభుత్వ భూములపై గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు పట్టాలు రాకపోవడం వల్ల మౌలిక సదుపాయాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల

SAI BALAJI DIGITALS PVT LTD